క్లుప్తంగా

ఏజీపీ చినవీరయ్యకు పరామర్శ

నిడమనూరు : నిడమనూరు కోర్టు ఏజీపీ వున్నం చినవీరయ్యను బుసిరెడి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి పరామర్శించారు. ఇటీవల చినవీరయ్య మాతృమూర్తి వున్నం బుచ్చమ్మ ఇటీవల వృద్ధాప్యంతో మృతిచెందారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి శుక్రవారం చినవీరయ్యను పరామర్శించి, బుచ్చమ్మ మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు. బుసిరెడ్డి వెంట నాయకులు దిలీప్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఉన్నం శ్రీనివాస్, ఈశ్వర్, కరుణాకర్, వెంకట్‌రెడ్డి, నారాయణ, శివారెడ్డి తదితరులు ఉన్నారు.

లయన్స్ క్లబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన


భూమి పూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : పట్టణంలోని రామచంద్రగూడెంలో గల టీకేవీ రంగనాయకమ్మ, రంగాచార్యులు కంటి వైద్యశాల ఆవరణలో లయన్స్ క్లబ్ నూతన భవన నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, పాశం రవీందర్‌రెడ్డి, డాక్టర్ జాడి రాజు, అనంతరెడ్డి, మధుసూదన్ రెడ్డి, కర్నాటి రమేష్, మదన్‌మోహన్, బాబురావు, వెంకటరత్నం, రేపాల మధుసూదన్, కోడె సతీష్, చిలుకూరి రామకృష్ణ, కేఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది వేడుకలు

మిర్యాలగూడ టౌన్ : హిందుత్వం.. ఒక జీవన విధానమని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నల్లగొండ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ బంటు జనార్దన్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు రోడ్డులో గల రాజా రైస్ మిల్ అపార్ట్మెంటులో గురువారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాషాయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయుధ పూజ నిర్వహించి మాట్లాడారు. జాతి నిర్మాణం కోసం ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన భూమికను పోషిస్తుందని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్లు పూర్తి చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖ్ చెరుపల్లి కరుణాకర్, వీరబోమ్మల యాదగిరి, బండారు ప్రసాద్, సుధాకర్, అజయ్, కిశోర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న ఎంఈఓ నోముల యాదగిరి

గుర్రంపోడు : ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు గడువు ఈ నెల 6వ తేదీ వరకు ఉందని మండల విద్యాధికారి నోముల యాదగిరి తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంతో పాటు కొప్పోలు, నడికూడ గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. 14ఏళ్లపై బడి, వివిధ కారణాలతో మధ్యలో బడిమానివేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఏడాది నుంచి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సందేహాలు ఉండే 9640859620,7993354861 నెంబర్లకు కాల్ చేసి సంప్రదించాలని కోరారు.

మందు, నాన్‌వెజ్ ముట్టని గ్రామస్తులు

తిప్పర్తి : గాంధీ జయంతి, విజయదశమి గురువారం ఒకేరోజు ఉండడంతో తిప్పర్తి మండలంలోని సిలార్‌మియాగూడెం గ్రామ ప్రజలు చుక్కా, ముక్కా ముట్టకుండా దసరా వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని నిర్ణయించారు. గాంధీ జయంతి సందర్భంగా గ్రామ పెద్దలు మందు, మాంసం ముట్టరాదని గ్రామంలో గురువారం ఉదయం చాటింపు చేశారు. అందరు ఏకతాటిపై ఉండి దసరా పండుగను సాదాసీదాగా జరుపుకోవాలని తీర్మానించారు. గ్రామంలో ఉన్న రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దసరా వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున గ్రామంలో ఏ ఒక్కరూ కూడా మాంసం తినకుండా ఉండాలని నిర్ణయించారని తెలిపారు. దసరా రోజు జమ్మి చెట్టుకు పూజలు చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, యర్రమాద నరేందర్ రెడ్డి, గ్రామస్తులు లింగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సూర్యప్రకాశ్‌రెడ్డి, లొడంగి వెంకన్న, సంజీవ, సీహెచ్.శ్రీనివాస్, అశోక్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత


తిరుమలగిరి(నాగార్జునసాగర్) : దుర్గామాత వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి


అంగడిపేట తండాలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : విజయదశమి వేడుకలను గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో గల దుర్గాదేవి వద్ద ఎమ్మెల్సీ కోటిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు

పెద్దఅడిశర్లపల్లి : దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం మండలంలోని అంగడిపేట తండాలో తుల్జా భవాని మాతా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి, మండల పర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతాపరెడ్డి, వెంకట్‌రెడ్డి, పాండు, చిరంజీవి, శ్రీను పాల్గొన్నారు.


అడవిదేవులపల్లిలో స్వామివార్లను ఊరేగిస్తున్న భక్తులు

చందంపేట : దైవ చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ అన్నారు. చందంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన మాట్లాడుతూ దుర్గామాత అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓర్సు యుగేందర్, జగదీశ్, జబ్బు శ్రీశైలం, గౌతమ్, సత్యనారి, కుమార్ పాల్గొన్నారు.


చందంపేట : పూజలో పాల్గొన్న వడ్త్య రమేష్‌నాయక్

పార్వతీపరమేశ్వరుల ఊరేగింపు

అడవిదేవులపల్లి : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో పార్వతి, పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను భక్తులు ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వెల్లటూరి రాంమోహన్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

సీపీఎంతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం

హాలియా : సీపీఎంతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చినపాక లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం హాలియా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. గ్రామాలలో ప్రజా సమస్యలను వెలికితీయడం, అధికారంలో ఎవ్వరు ఉన్నా పోరాటాలు చేసేది కమ్యూనిస్టు నాయకులే అని అన్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజలతోనే ఉంటూ.. ప్రజా సమస్యలపై పోరాడేది సీపీఎం అని తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శులు దైద శ్రీను, కందుకూరి కోటేష్, దుబ్బ రాంచంద్రయ్య, జటావత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చినపాక లక్ష్మీనారాయణ

సుమిత్ర బాయ్‌కి నివాళి


సుమిత్ర బాయ్(ఫైల్)

మిర్యాలగూడ అర్బన్ : సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ సతీమణి సుమిత్ర బాయ్ అనారోగ్యంతో మిర్యాలగూడ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా శుక్రవారం ఆరోగ్య పరిస్థితి విషమించి మృతిచెందింది. సుమిత్ర బాయ్ మృతికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి ఐలయ్య, వీరేపల్లి వెంకటేశ్వర్లు, బండా శ్రీశైలం, నాగార్జున, ప్రమీల, ప్రభావతి, లక్ష్మీనారాయణ తదితరులు సంతాపం ప్రకటించి సానుభూతి తెలిపారు.

ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో ఖడ్గం ఊరేగింపు

రామగిరి(నల్లగొండ): విజయదశమి సందర్భంగా ఆర్య సమాజ్ మందిరం ఆధ్వర్యంలో పాతబస్తీలోని ఆర్య సమాజ్‌లో గురువారం యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా పాదూరు శ్రీనివాసరెడ్డికి మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఖడ్గాన్ని అందజేశారు. అనంతరం కర్ర సాములు, కోలాటాలు, నృత్యాలతో ఖడ్గాన్ని ఊరేగించారు. పాతబస్తీ, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, క్లాక్ టవర్, రామగిరి మీదుగా ఆర్య సమాజ్ వరకు ఊరేగింపు కొనసాగింది. కార్యక్రమంలో ఆర్య సమాజ్ చైర్మన్ బోయపల్లి కష్టారెడ్డి, గోపాల్ రెడ్డి, షాపల్లి రవి ప్రసాద్, ఎర్రమద లక్ష్మీనర్స్, జోష్ణ, కటికం సత్తయ్య, జంజిరాల నాగరాజు, జొన్నలగడ్డ శశిరేఖ, పండిత్ విశ్వామిత్ర తదితరులు పాల్గొన్నారు.


శోభాయాత్రలో పాల్గొన్న ఆర్యసమాజ్ సభ్యులు


ఖడ్గాన్ని అందజేస్తున్న బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి నివాళి


నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ: మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మృతి చెందడంతో శుక్రవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో దామోదర్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, బుర్రి శ్రీనివాసరెడ్డి, అబ్బగోని రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మృతదేహాన్ని హైదరాబాద్ నుంచి సూర్యాపేటకు తీసుకెళ్తుండగా నకిరేకల్‌లో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో వాహనాన్ని ఆపి నివాళులర్పించారు. దామోదర్‌రెడ్డి పార్థివదేహానికి ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ జెండా కప్పి, పూలమాల వేశారు. కార్యక్రమంలో దుబ్బాక నర్సింహారెడ్డి, టీపీసీసీ మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య, నకిరేకంటి ఏసుపాదం, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, బ్రహ్మదేవర రమేష్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, యాస కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో లైబ్రేరియన్ మృతి


కట్టా నాగయ్య(ఫైల్)

రామగిరి(నల్లగొండ): జిల్లా గ్రంథాలయంలో అసిస్టెంట్ లైబ్రేయన్‌గా విధులు నిర్వర్తిస్తున్న కట్ట నాగయ్య (55) శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. వివరాలు.. కట్ట నాగయ్య దసరా పండుగకు తన స్వగ్రామం వలిగొండ మండలం నాగారం గ్రామానికి వెళ్లాడు. కుటుంబ సభ్యులతో కలిసి గురువారం అర్ధరాత్రి వరకు వేడుకలు జరుపుకున్నారు. తెల్లవారుజామున అకస్మాత్తుగా గుండెలో నొప్పి వస్తోందని కుటుంబ సభ్యులకు చెప్పి కొద్ది నిమిషాల్లోనే చనిపోయాడు. నాగయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నాగయ్య మృతదేహానికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.హఫీజ్ ఖాన్, మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, గ్రంథాలయ సిబ్బంది నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగారంలో అంత్యక్రియలు పూర్తి చేశారు.

తోపుల మైసమ్మ తొట్టెల పండుగ

రామగిరి(నల్లగొండ): దసరా సందర్భంగా నల్లగొండ పట్టణంలోని లైన్‌వాడీలోని కాలనీవాసులు తొట్టెల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ములకల ముత్తమ్మ ఆధ్వర్యంలో తొట్టెలలో అమ్మవారిని మేళతాళాలతో ఊరేగించారు. అనంతరం ప్రత్యేక పూజలు, బలి కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో నాగలక్ష్మి, సరస్వతి, వట్టేపు శోభన్‌కుమార్, సూర్యదత్, జగన్‌మోహన్, శ్రీకాంత్, ఐశ్విక తదితరులు పాల్గొన్నారు.


తోపుల మైసమ్మ ఊరేగింపు

అంబరాన్నంటిన దసరా సంబురాలు


హాలియాలో రావణ దహనం చేస్తున్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి


మిర్యాలగూడ : ఎన్‌ఎస్పీ క్యాంపులో రావణ దహనకాండ


దేవరకొండ : వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్


హాలియాలో జమ్మిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, నాయకులు


త్రిపురారం : శమీ పూజలో పాల్గొన్న గ్రామస్తులు


జమ్మి పూజలో నల్లచెలమూల గ్రామస్తులు


వేములపల్లి : జమ్మికి వెళ్తున్న భక్తులకు శీతలపానీయాలు అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు


నాగార్జునసాగర్ : జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న భక్తులు


మిర్యాలగూడ : శమీ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

గాంధీ ఆశయసాధనకు కృషిచేయాలి


మిర్యాలగూడ : గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్


తిరుమలగిరి(నాగార్జునసాగర్) : గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్

మిర్యాలగూడ : మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. మహాత్మగాంధీ జయంతి సందర్భంగా గురువారం పట్టణంలోని సాగర్ రోడ్డులో గల గాంధీ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించి మాట్లాడారు. స్వాతంత్రోద్యమంలో గాంధీ ప్రధాన పాత్ర పోషించి సత్యం, అహింసా అనే ఆయుధాలతో ఆంగ్లేయులను తరిమికొట్టి మన స్వరాజ్య కాంక్షను నెరవేర్చారని అన్నారు. కాగా, పలు పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రైస్ మిల్లర్లు గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని సాగర్ రోడ్డులో మహాత్మాగాంధీ జయంతిని ఫెయిత్ బంజార అనాథ ఆశ్రమం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి అనాథ పిల్లలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దుబ్బతండాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఫెయిత్ బంజార అనాథ ఆశ్రమ వ్యవస్థాపకులు ధీరావత్ హన్యానాయక్, పాస్టర్లు రమాబాయి, సుధారాణి, భాను ప్రసాద్, వీరన్న, మానస, శిరీష, వసంత, బాలాజీ, శాంతి, స్వప్న, కల్పన, లక్ష్మి, అరుణ తదితరులు ఉన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : గాంధీ జయంతి వేడుకలను గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో గల గాంధీ విగ్రహానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హాలియా : అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందా సైదులురావు గౌతమ్, తెలగంశెట్టి నరసింహరావు, కొత్తంశెట్టి నారాయణరావు, కుందుల కాంతారావు, తెలగంశెట్టి అప్పారావు, కంచనపల్లి రవీంద్ర, వేమాల హేమంత్, కందుల రేవంత్, వెంకటరాములు, షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ: మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ విగ్రహానికి దేవరకొండ పట్టణంలోని రవీంద్రకుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో గాజుల ఆంజనేయులు, రవి, చంద్రమౌళి, రాజేష్, బొడ్డుపల్లి కృష్ణ, వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

గాంధీ జయంతిని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌విటి, శ్రీధర్ గౌడ్, శాంసన్, నిరంజన్, శేఖర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

మహాత్మా గాంధీ జయంతి వేడుకలను దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఈ రాజు, సక్యనాయక్, రవికుమార్, చంద్రమౌళి, సిబ్బంది పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను గురువారం కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రవీణ్, లక్ష్మణ్, మాధవ్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను గురువారం పెద్దఅడిశర్లపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు, అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు విడియాల రామయ్య, సముద్రాల శేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు వీరమల్ల పరమేశ్, ఇడుకుళ్ల నాగేష్, దొడ్డి లక్ష్మయ్య, భిక్షమయ్య, గట్టు శ్రీనివాస్, ఉప్పల కోటి, కుంచకూరి శేఖర్, వెంకటేశ్వర్లు, జగన్, తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ టౌన్ : గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఫెయిత్ బంజార అనాథ ఆశ్రమం పిల్లలు


హాలియా : నాయుడుపాలెంలో..


దేవరకొండ: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్


కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ..